## పాండ్ యాష్ తరలింపుపై హైకోర్టు తీర్పును

# అవహేళన చేస్తారా..!?

## గిరిజనుల నోటికాడ కూడు లాక్కోవడం సరికాదు

- గిరిజన కాంట్రాక్టర్లను వేధిస్తున్న కాంగ్రెస్ ఎమ్మెల్యేలు
- పాండ్ యాష్ గిరిజన కాంట్రాక్టర్లకు తక్షణమే అగ్రిమెంట్ చెయ్యాలి
- జెన్కో యాజమాన్యం అర్హులకు అనుమతులు ఇవ్వాలి
- లేని యడల గిరిజన కాంట్రాక్టర్ల తరుపున బీజేపీ పోరాటం చేస్తాం
- బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు

**కొత్తగూడెం, డిసెంబర్09(కెరటం ప్రతినిధి)**

పాండ్ యాష్ తరలింపుపై హైకోర్టు ఇచ్చిన తీర్పును అవహేళన చేస్తూ.. జెన్కో యాజమాన్యంపై ఒత్తిడి తెచ్చి తమకు అనుకూలంగా ఉన్నవారికి అనుమతులు ఇవ్వాలని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు చూస్తున్నారని, అందుకు ఒక మంత్రి సైతం సహకారం అందిస్తున్నారని, అందుకు గిరిజన కాంట్రాక్టర్లను వేధిస్తున్నారని, పాండ్ యాష్ గిరిజన కాంట్రాక్టర్లకు తక్షణమే అగ్రిమెంట్ చెయ్యాలని, జెన్కో యాజమాన్యం అర్హులకు అనుమతులు ఇవ్వాలని, లేని యడల గిరిజన కాంట్రాక్టర్ల తరుపున బీజేపీ పోరాటం చేస్తామని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలోని ప్రెస్ క్లబ్ లో బీజేపీ పార్టీ, గిరిజన కాంట్రాక్టర్ల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతు కేటిపిఎస్ విద్యుత్ ఉత్పత్తి కర్మాగారం నుండి వచ్చే వేస్ట్ బూడిద (పాండ్ యాష్) తరలింపు చేసుకుంటు అనేక సంవత్సరాలుగా కేటిపిఎస్ చుట్టు వున్న కాలుష్య ప్రభావిత ప్రాంతాలు అయిన కరక వాగు, పును కుల, పుల్లాయిగూడెం, సూరారం గ్రామాలకు చెందిన కొందరు జీవనం కొనసాగిస్తున్నారు అని అన్నారు. ఈ క్రమంలో ప్రభావిత గ్రామాలు పూర్తిగా 1/70 యాక్ట్ పరిధిలో ఉండటంతో ఆ గ్రామాలకు చెందిన పాండ్ యాష్




గిరిజన కాంట్రాక్టర్లు కేవలం పాండ్ యాష్ తరలింపు పనులు గిరిజన కాంట్రాక్టర్లకు కేటాయించాలని 2023వ సంవత్సరంలో డబ్ల్యూపి.11261/2023న రాష్ట్ర హై కోర్టులో ముగ్గురు కేసు వెయ్యడం జరిగినది అని అట్టి విషయంలో రాష్ట్ర హై కోర్టు తేదీ 04-04-2024 న ప్రభావిత గిరిజనులకే పాండ్ యాష్ పనులు కేటాయించాలని తీర్పు ఇచ్చినది ఆ తీర్పులో భాగంగా ఐటిడిఏ పీవో చే ప్రభావిత గ్రామాల్లోని అర్హులను ఎంపిక చెయ్యాలి ఆ విధంగా 39 మందిని పీవో ఎంపిక చేసినారు అని అన్నారు. ఆ తీర్పుకు అనుకూలంగా జెన్కో యాజమాన్యం కేసు వేసిన ముగ్గురికీ పాండ్ యాష్ పనులు వెంటనే కేటాయించింది అని అన్నారు. అదే విధంగా ప్రభావిత గ్రామాలకు చెందిన 13 మంది గిరిజన కాంట్రాక్టర్లు రాష్ట్ర హై కోర్టులో నెల క్రితం డబ్ల్యూపి 32042/2024 కేసు వెయ్యడం జరిగినది. ఈ కేసులో కూడా గత కేసులాగే ప్రభావిత గ్రామాల్లోని అర్హులైన గిరిజన కాంట్రాక్టర్లకు పాండ్ యాష్ పనులు కేటాయించాలని తేదీ 18-11-2024న హై కోర్టు తీర్పు ఇచ్చినది అన్నారు. కానీ ఈ జిల్లాకి చెందిన ఇద్దరు ఎమ్మెల్యేలు, ఒక మంత్రి ఈ విషయంలో జోక్యం చేసుకొని రాష్ట్ర ఉన్నత న్యాయ స్థానం తీర్పు ఇచ్చిన సరే వారికీ అనుమతులు ఇవ్వకుండా అవుతున్నారు అని అన్నారు. కేవలం అధికార పార్టీ వద్దకు కాంట్రాక్టర్లు పోయి మాట్లాడటం లేదని జెన్కో యాజమాన్యంపై ఒత్తిడి తెచ్చి కోర్టు ఆర్డర్‌ను కుడా పక్కన పెట్టి గిరిజన కాంట్రాక్టర్లను వేధిస్తున్నారు అని అన్నారు. అర్హులైన గిరిజన కాంట్రాక్టర్లు కోర్టు ఆర్డర్ వచ్చిన దానిలో ఉన్న వారు ఒక్కొక్కరు 86 వేల రూపాయలు జెన్కో యాజమాన్యంకు డిడిలు కూడ కట్టినారు కానీ కేవలం అధికార పార్టీకి చెందిన మంత్రి, శాసన సభ్యుల బినామీ ల కోసం మిగిలిన వారికీ కోర్టు ఆర్డర్ ఉన్న పాండ్ యాష్ తరలింపుకు జెన్కో యాజమాన్యం అనుమతులు ఇవ్వకపోవడంలో ఆంతర్యం ఏమిటి అని అన్నారు. ఇప్పటికైనా జెన్కో యాజమాన్యం అర్హులై, హై కోర్టు ఆర్డర్‌లో ఉన్న వారికీ తక్షణం పాండ్ యాష్ తరలింపుకు అనుమతులు ఇవ్వాలని లేని యడల గిరిజన కాంట్రాక్టర్ల తరుపున బీజేపీ పోరాటం చేస్తుందని అవసరమైతే కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి దృష్టికి తీసుకువెళతం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ గిరిజన మోర్చ జిల్లా కార్యదర్శి మాలోత్ ప్రశాంత్ నాయక్, ధరావత్ నరేష్, భట్టు అశోక్ (యాష్ కాంట్రాక్టర్), భట్టు శ్రీకాంత్(యాష్ కాంట్రాక్టర్), భట్టు రాము (యాష్ కాంట్రాక్టర్), భట్టు వీరు (యాష్ కాంట్రాక్టర్ ) కిట్టు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ సవాలుగా వాతావరణంలో మార్పులు

**హైదరాబాద్, డిసెంబర్09(కెరటం ప్రతినిధి)**

వాతావరణంలో మార్పులు ప్రపంచానికి సవాలుగా మారాయని ఐఎఫ్సీ ఇండియా కంట్రీ హెడ్ వెండీ వెర్నర్ తెలిపారు. ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ఫిక్కీ) తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఆధ్వర్యంలో 'సస్టైనబుల్ ఫ్యూచర్: ది నెట్ జీరో డైలాగ్' అనే అంశంపై నిర్వహించిన సదస్సును హెూటల్ అవాసాలో ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఫిన్లాండ్ గౌరవ కాన్సుల్ జనరల్ ఎరిక్ ఆఫ్ హాల్స్‌ట్రామ్, సందీప్ కుమార్ సుల్తానియా హాజరయ్యారు. ఈ సందర్భంగా వెండీ వెర్నర్ మాట్లాడుతూ ఈ మార్పులు మన జీవితాలపై ప్రభావం చూపుతున్నాయని తెలిపారు. మన ఆర్థిక వ్యవస్థ, వ్యక్తిగత వ్యాపారాలు, సమాజం, మన గ్రహ భవిష్యత్తుకు ఎంతో కీలకమన్నారు. గతంలో స్థిరత్వం, లాభదాయకత పరస్పర విరుద్ధంగా భావించేవారన్నారు. వ్యాపారులు లాభాలపై మాత్రమే దృష్టి పెట్టేవారని తెలిపారు. సామాజిక ప్రభావాన్ని పట్టించుకునే వారు కాదన్నారు. కానీ ఈ రోజుల్లో ఈ రెండు లక్ష్యాలు కలిసి నడవాల్సి ఉందన్నారు. ప్రపంచ బ్యాంకు గ్రూపులో భాగంగా ఒక అంతర్జాతీయ పెట్టుబడిదారుడిగా పర్యావరణం, సామాజిక పాలనా రంగంలో స్థిరత్వాన్ని మనం ఏదైనా ఆర్థిక స్థిరత్వంలో ప్రధాన భాగంగా చూస్తామన్నారు. స్థిరత్వం తప్పనిసరి లక్ష్యంగా మారిందన్నారు. ముఖ్యంగా యువత పర్యావరణం, సామాజిక బాధ్యతకు ప్రాధాన్యత ఇచ్చే బ్రాండ్లు, ఉత్పత్తులను ఎక్కువగా ఆదరిస్తున్నారని చెప్పారు. ప్రభుత్వాలు కూడా కఠినమైన ప్రమాణాలను అమలు చేస్తూ ముందుకు వస్తున్నాయని తెలిపారు. భారతదేశం కూడా ఈ నియంత్రణలో ముందంజలో ఉందన్నారు. నియమాలు, అవసరాలు, వాతావరణ సవాళ్ళ ప్రభావాన్ని పరిగణలోకి తీసుకోకుండా వ్యాపారులు తమ ఆపరేషనల్ రిస్కులను సరైన విధంగా అర్థం చేసుకోలేరన్నారు. వ్యాపారులు రిస్క్ మేనేజ్‌మెంట్, అవకాశాలను తమ వ్యూహాల్లో భాగంగా స్థిరత్వాన్ని చేర్చుకోవాలన్నారు. అన్ని వనరులను తిరిగి ఉపయోగించే సర్క్యులర్ ఎకానమీ మోడళ్లు కీలకమన్నారు. దీనికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుంచి గట్టి మద్దతు ఉందన్నారు. భవిష్యత్తులో స్థిరత్వ కార్యక్రమాల్లో ఏఐ, ఎల్ఓటీ, బ్లాక్‌చైన్ వంటి టెక్నాలజీలను ఉపయోగించడం కీలకంగా మారుతుందని తెలిపారు. ఇవి గ్లోబల్ ఎనర్జీ ఎఫిషియెన్సీ, వనరుల ట్రాకింగ్, వినియోగం మెరుగుపరచడంలో సహాయపడతాయని తెలిపారు. భారతదేశంలో ఐఎఫ్సీ కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు. ప్రపంచంలోనే అత్యంత ప్రధానమైన దేశాలలో భారత్ ఒకటన్నారు. భారతదేశంలోని ప్రైవేట్ కంపెనీల్లో ఐఎఫ్సీ తొమ్మిది బిలియన్ డాలర్ల పెట్టుబడులను కలిగి ఉందన్నారు. గత సంవత్సరంలో మాత్రమే క్లైమేట్ ఫైనాన్సింగ్లో ఒక బిలియన్ డాలర్ల పైగా పెట్టుబడులు పెట్టారన్నారు. పునరుత్పాదక శక్తిలో ఒక ప్రధాన పెట్టుబడిదారుగా ఉందని చెప్పారు. గ్రీన్కో వంటి సంస్థలతో భాగస్వామ్యానికి సిద్ధంగా ఉన్నామన్నారు. కొత్త టెక్నాలజీ అభివృద్ధి చేసి 24 గంటలు పూర్తిగా పునరుత్పాదక శక్తిని అందించే విధానంపై దృష్టి పెట్టామని చెప్పారు. వ్యవసాయ రంగంలో నూతన ఆవిష్కరణలు, సాంకేతికతలపై ప్రత్యేకంగా దృష్టి సారించామని తెలిపారు. జెండర్ సమానత్వానికి ప్రాముఖ్యత ఇస్తున్నామన్నారు.

ఈ సందర్భంగా ఫిక్కీ తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ కో ఛైర్మన్ వీవీ రామరాజు మాట్లాడుతూ వాతావరణ మార్పులు ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా జీవితాలను, ఆర్థిక వ్యవస్థలను, పర్యావరణ వ్యవస్థలను ప్రభావితం చేసే ఒక వాస్తవం అన్నారు. ఈ సదస్సు నిర్మాణం సార్థకమైన చర్చలకు ఊతం ఇవ్వడానికి రూపొందించబడిందని తెలిపారు. ఈ సందర్భంగా ఫిక్కీ నేషనల్ కమిటీ ఆన్ ఎన్విరాన్మెంట్, క్లైమేట్ చేంజ్, అడ్వైజర్, గ్రీన్కో గ్రూప్ కో ఛైర్మన్ డాక్టర్ పీ రాంబాబు మాట్లాడుతూ ప్రపంచం కోవిడ్‌ను ఎలా ఎదుర్కొందో?.. ఆ విధానం మనకు సరికొత్త ఆశను కల్పిస్తుందని తెలిపారు. నా దృష్టికి వచ్చిన విషయం ఏమిటంటే, గ్రీన్‌ను స్థిరంగా చేయడం, గ్రీన్‌ను సామాజికంగా, పర్యావరణపరంగా ఆమోదయోగ్యంగా చేయడం సాధ్యమేనన్నారు. ఈ సమావేశంలో ప్యానల్ చర్చలు, ప్రాక్టికల్ వర్క్‌షాప్ నిర్వహించారు. 'షేపింగ్ ది సస్టెయినబుల్ ఎనర్జీ ఫ్యూచర్ - ఇన్నోవేటివ్ టెక్నాలజీస్' అనే ప్యానల్ చర్చలో నిపుణులు మాట్లాడారు. 'కార్పొరేట్ సస్టెయినబిలిటీ - నెట్-జీరో ఉద్గారాలను సాధించడానికి వ్యూహాలు' అనే చర్చలో కార్పొరేట్ నాయకులు తమ కేసు అధ్యయనాలను, వ్యాపార మోడళ్లలో సస్టెయినబిలిటీని సమగ్రమైనదిగా సమర్పించారు. 'డెకార్బనైజేషన్, గ్రీన్ ఫైనాన్స్ ఇండ్ బిల్డింగ్స్' అనే మరో ప్యానల్ చర్చలో పర్యావరణ హిత ఆర్థిక పద్ధతులు, గ్రీన్ బాండ్స్, కార్బన్ క్రెడిట్స్ వంటి వాటిని ఉపయోగించి తక్కువ కార్బన్ ఆర్థిక వ్యవస్థలను ప్రేరేపించడంపై చర్చ జరిగింది. ఈవై ఇండియా క్లైమేట్ చేంజ్, సస్టెయినబిలిటీ సర్వీసెస్ లీడర్ చైతన్య కలియా వర్క్‌షాప్ లో తయారీ రంగంలో డెకార్బనైజేషన్ సాధించడంపై శిక్షణ ఇచ్చారు. గ్రీన్‌కో గ్రూప్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, గ్రూప్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ మౌర్య పైడా పాల్గొన్నారు.

## పై ఆంకాలజీ అండ్ అంబర్ స్కిన్, హెయిర్ క్లినిక్ ప్రారంభం

**- ఇది అడ్వాన్స్డ్ క్యాన్సర్, స్కిన్ కేర్ సెంటర్**

**హైదరాబాద్, డిసెంబర్09(కెరటం ప్రతినిధి)**



అడ్వాన్స్డ్ క్యాన్సర్, స్కిన్ కేర్ కోసం ఏర్పాటు చేసిన 'పై ఆంకాలజీ అండ్ అంబర్ స్కిన్, హెయిర్ క్లినిక్'ను ఆధ్యాత్మిక గురువు ఆచార్య సత్యనారాయణ కొంపల్లిలో ప్రారంభిం చారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని స్థానికులకు ఉచితంగా క్యాన్సర్ స్క్రీనింగ్, సౌందర్య కన్సల్టేషన్లు అందించనున్నారు. ఈ సందర్భంగా క్యాన్సర్ నిపుణులు డాక్టర్ భరత్ పటోడియా మాట్లాడుతూ ఈ కేంద్రం అధునాతన క్యాన్సర్ చికిత్స, ప్రీమియం సౌందర్య సేవలు అందించడానికి సిద్ధంగా ఉందన్నారు. హైదరాబాదులో ఇది మూడో కేంద్రం అన్నారు. గచ్చిబౌలి, నల్లగండ్లలో రెండు కేంద్రాలు కలవన్నారు. ఈ రెండింటిని ఎయిగ్ హాస్పిటల్స్ ఛైర్మన్ డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి గతంలో ప్రారంభించారని తెలిపారు. ఈ ఆంకాలజీ సెంటర్ రొమ్ము, ప్రోస్టేట్, నోటి క్యాన్సర్ స్క్రీనింగ్, ఇన్ఫ్యూషన్ చైర్స్, ప్రైవేట్ క్యాబిన్లు తదితర అధునాతన మౌలిక సదుపాయాలను కలిగి ఉందన్నారు. ఇవి రోగులకు ఎంతో సౌకర్యంగా ఉంటాయన్నారు. ఈ కేంద్రంలో అనుభవజ్ఞులైన క్యాన్సర్ వైద్యులు, సర్టిఫికెట్ పొందిన నర్సుల బృందం కలదన్నారు. క్లినిక్ క్యాన్సర్ రోగుల పూర్తి అవసరాలను తీర్చడానికి కీమోథెరపీ, సర్జరీ, రేడియేషన్ థెరపీ, పెయిన్ రిలీఫ్, న్యూట్రిషనల్ కౌన్సెలింగ్, సైకలాజికల్ సపోర్ట్తో సహా అధునాతన క్యాన్సర్ చికిత్సలు వంటి అనేక రకాల సేవలను అందిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా సీనియర్ డెర్మటాలజిస్ట్ డాక్టర్ శాలిని పటోడియా మాట్లాడుతూ అంబర్ క్లినిక్స్ వ్యక్తిగత సౌందర్య అవసరాలకు అనుగుణంగా ప్రీమియం, అధునాతన కాస్మెటిక్ డెర్మటాలజీ చికిత్సలను అందిస్తుందన్నారు. ఈ చికిత్సల్లో శస్త్రచికిత్స అవసరం లేకుండా ముఖ చికిత్స, ముడతల తగ్గింపు కోసం బోటాక్స్, ఫిల్లర్లు, కొవ్వును తగ్గించడానికి స్కల్ప్టింగ్ టెక్నాలజీలు, అధునాతన లేజర్ టెక్నాలజీతో పచ్చబొట్లు తొలగించడం, మృదుత్వాన్ని మెరుగుపరచడానికి వ్యక్తిగత చికిత్సలు, లేజర్ హెయిర్ రిమూవల్, హెయిర్ ట్రాన్స్ప్లాంటేషన్, పీఆర్పీ/జీఎఫ్సీ వంటి సేవలు ఉన్నాయని చెప్పారు. ప్రత్యేకమైన పరికరాలలో ట్రిపుల్ వేవ్లెంగ్త్ లేజర్, క్రయోలిపోలిసిస్, పెల్విక్ మసిల్ టోన్ టెక్నాలజీలు ఉన్నాయని తెలిపారు.